క్లుప్తంగా

ఉద్యమకారుల పాదయాత్ర జయప్రదం చేయాలి

తుంగతుర్తి : తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఈ నెల 19న కొత్తగూడెంలోని మారోజు వీరన్న స్థూపం వద్ద నుంచి హైదరాబాద్ వరకు చేపట్టే పాదయాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఉప్పుల మల్లయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. పాదయాత్రకు ఉద్యమకారులు, ప్రజాస్వామ్యవాదులు హాజరుకావాలని కోరారు. ఆయనతో పాటు శీలం మల్లయ్య, వెంకన్న, మహేష్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

అర్వపల్లి : సంక్రాంతి పండుగ సందర్భంగా జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అడివెంలలో రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ, డైరెక్టర్ మడ్డి పద్మ తెలిపారు. ప్రథమ బహుమతి రూ.10,016, ద్వితీయ బహుమతి రూ.5,016, తృతీయ బహుమతి రూ.3,016 ఇవ్వనున్నట్లు చెప్పారు. క్రీడాకారులు పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.

బస్టాండ్ నిర్మించాలి



అర్వపల్లిలో మాట్లాడుతున్న నాయకులు

అర్వపల్లి : రెండు హైవేలకు ప్రధాన కూడలైన అర్వపల్లిలో బస్టాండ్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ బస్టాండ్ ఐక్యసాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానికంగా ప్రదర్శన చేసి నిరసన వ్యక్తం చేశారు. రెండు జాతీయ రహదారులపై ఉన్న అర్వపల్లిని అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఐక్యసాధన సమితి జేఏసీ అధ్యక్షుడు మచ్చ నర్సయ్య, సీపీఎం జిల్లా నాయకురాలు చెరుకు ఏకలక్ష్మి, ఈదురు వీరపాపయ్య, దిర్శనపు కృష్ణమూర్తి, రెంటాల కరుణకుమార్, శిగ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

అర్వపల్లి : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి కోరారు. అడివెంల గ్రామంలో వివేకానంద రూరల్ డెవలప్‌మెంట్, డీసీసీబీ మాజీ చైర్మన్ బీరవోలు సోమిరెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేటకు చెందిన కేకే హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులను పరీక్షించి మందులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకుడు ఎడ్ల సైదులు, గ్రామ అధ్యక్షుడు పిట్టల సైదులు, స్వామి వివేకానంద సంస్థ ఉపాధ్యక్షుడు ఎండీ జీషాన్‌అలీ, బంటు యాదగిరి, మాదగాని విక్రం, బోయపల్లి సైదులు, రవి, ఆవుల విక్రం, అంజయ్య, విద్యాసాగర్, అజయ్, గణేష్, అంజయ్య, లింగయ్య పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

అర్వపల్లి : మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామ మున్నూరు కాపు స్ఫూర్తి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఐక్యతకు మారుపేరుగా తమ స్ఫూర్తి సంఘం నిలుస్తుందని సంఘం నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆకుల సోమేష్, కేసాని అంజయ్య, కామిశెట్టి అంజయ్య, సుధాకర్, నర్సింహారావు, తూడి మల్లేష్, ఆకుల శ్రీను, రాజేందర్, లింగయ్య, కరుణాకర్, జానకిరాం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

మద్దిరాల : మండల పరిధిలోని కుక్కడంలో ఆదివారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల నాయకుడు దండెంపల్లి నరేష్‌గౌడ్ పార్టీ కార్యకర్తలకు సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జలగం నరేష్‌గౌడ్, శ్రీను, నందు, హరీష్, నరేందర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ బహూకరణ



కంప్యూటర్ బహూకరిస్తున్న దాతలు

నాగారం : మండల పరిధిలోని పేరబోయిన గూడెం గ్రామ పంచాయతీకి గ్రామానికి చెందిన పేరబోయిన భిక్షం కుటుంబ సభ్యులు పేరబోయిన వీరేష్, నరేష్‌లు ఆదివారం రూ.32వేల విలువైన కంప్యూటర్, ప్రింటర్‌ను అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి సంతోష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ధనుర్మాస పూజలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం 28వ పాశురం అనుసరించి అర్చకులు పూజలు నిర్వహించారు. అలాగే మహిళలు మంగళహారతులతో వచ్చి గోదాదేవికి కుంకుమార్చన కార్యక్రమం జరిపారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు



సూర్యాపేట టౌన్ : 33వ వార్డులో ముగ్గులు వేస్తున్న మహిళలు



తిరుమలగిరిలో ముగ్గులు వేస్తున్న మహిళలు



చివ్వెంల : బహుమతులు ఇస్తున్న నిర్వాహకులు



చివ్వెంల : ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

సూర్యాపేటటౌన్ : సంక్రాంతి ముగ్గులు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఉండ్రుగొండ అభివృద్ధి కమిటీ చైర్మన్, ప్రముఖ వైద్యుడు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. సూర్యాపేట పట్టణంలోని 33వ వార్డులో డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ఆయన సతీమణి న్యాయవాది వూర గాయత్రి ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డుకు చెందిన మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా రూ.5000 విలువైన పట్టుచీర, రెండవ బహుమతిగా రూ.3000 విలువ గల పట్టు చీర, తృతీయ బహుమతిగా రూ.2000 విలువ గల పట్టు చీరను రామ్మూర్తి యాదవ్ కుమార్తె నేహ ఆధ్వర్యంలో బహూకరించారు. మిగిలిన విజేతలకు చల్లా శృతి ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, కౌన్సిలర్లు షఫి వుల్లా, వెలుగు వెంకన్న, నామా అరుణ, గుడిపూడి వెంకటేశ్వర రావు, గట్టు శ్రీనివాస్, ఎడ్ల వీరమల్లు, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్, వల్దాసు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పాత బస్తీ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నరేష్, సోమరాజు, సోమేశ్వర్, శ్యామ్, మహేందర్, నాగరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నాగారం మండల కేంద్రంలో క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు, విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్రాంతి యువజన సంఘం అధ్యక్షుడు చిప్పలపల్లి చిరంజీవి, సంఘం ఉపాధ్యక్షుడు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి కూరం వెంకన్న, దేవరకొండ మురళి, చంద్రశేఖర్, శివ, మల్లేష్, గిరి, రామకృష్ణ, చిన్ని, పండు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గండూరి బ్రదర్స్ వస్త్రాలయం ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో గండూరి గార్డెన్స్‌లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుధా బ్యాంకు ఎండీ పెద్దిరెడ్డి గణేష్, వ్యాపారవేత్త తోట శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట : విద్యానగర్‌లో బహుమతి తీసుకుంటున్న చిన్నారి సిన్మాయన



నాగారంలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు, విద్యార్థులు

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



తిరుమలగిరిలో అరెస్టయిన నాయకులు

తుంగతుర్తి : రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం భువనగిరిలో జరిగే ధర్నాకు వెళ్లకుండా పోలీసులు బీఆర్‌ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. అరెస్టయిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, గునగంటి సంతోష్, మేకల శాంతయ్య, తడకమళ్ల రవికుమార్, బొంకూరి మల్లేష్, ఉప్పుల నాగమల్లు, కందే అంజయ్య, శ్రీకాంత్, మల్లికార్జున్, మధు ఉన్నారు.

తిరుమలగిరి : ఆదివారం భువనగిరిలో జరిగే ధర్నాకు వెళ్లకుండా పోలీసులు బీఆర్‌ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సతీష్, జెడ్పీటీసీ రవీందర్, నరోత్తమ్ రెడ్డి, షకీల్, రవీందర్, బాబు, ప్రవీణ్, లింగయ్య, వెంకన్న, శ్రీనివాస్, ఖాసిమ్, సుమన్, నరేష్, వీరేష్, శంకర్ తదితరులు ఉన్నారు.

నాగారం : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని నిరసిస్తూ ఆదివారం భువనగిరిలో చేపట్టిన మహాధర్నా కార్యక్రమానికి తరలివెళ్లకుండా పోలీసులు ముందస్తుగా స్థానిక బీఆర్‌ఎస్ నాయకులను అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు దోమల బాలమల్లు, కన్నెబోయిన మల్లేష్, ఈదుల కిరణ్, కన్నెబోయిన కుమార్, దర్శనం శేఖర్ తదితరులు ఉన్నారు.



తుంగతుర్తి పోలీస్‌స్టేషన్‌లో..



నాగారంలో..

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి, తదితరులు

సూర్యాపేట : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను ఆదివారం జిల్లా కేంద్రంలోని వైట్‌హౌస్‌లో ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పీఆర్‌టీయూకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. నూతన సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, పీఆర్‌టీయూ టీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు తంగేళ్ల జితేందర్‌రెడ్డి, జ్యోతుల చంద్రశేఖర్, చింతరెడ్డి రామలింగారెడ్డి, ధావుర్య, మామిడి వెంకన్న, దయాకర్, గంజి శంకర్, మహేష్, చెవుగాని వెంకయ్య, సత్యనారాయణ, నరేందర్‌రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

వివేకానంద జీవితం ఆదర్శనీయం



సూర్యాపేట టౌన్ : వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



తిరుమలగిరిలో వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొన్న లయన్స్ క్లబ్ సభ్యులు

సూర్యాపేటటౌన్ : వివేకానంద జీవితం యువతకు ఆదర్శమని జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బెల్లంకొండ రామ్మూర్తి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్వి హాస్పిటల్‌లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ ఉద్యోగుల యువజన సంఘం ప్రధాన కార్యదర్శి చిత్తలూరు యాదగిరి గౌడ్, గునగంటి వెంకటేశ్వర్లు గౌడ్, ఎలుగూరి కిరణ్ గౌడ్, అబ్బగోని వెంకటయ్య గౌడ్, చీకూరి అనిల్ గౌడ్, మండవ నరేష్ గౌడ్, రాచకొండ సురేష్ గౌడ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : స్వామి వివేకానంద జయంతి వేడుకలను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేష్, కార్యదర్శి గణేష్, రామచంద్రం గౌడ్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, గిరి గౌడ్ పాల్గొన్నారు.

అత్మకూరు (ఎస్) : ముక్కుడు దేవులపల్లి గ్రామంలో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు ఇరుగు మధుకర్, సంఘం ప్రధాన కార్యదర్శి కోడి ఉపేందర్, ఇరుగు అశోక్, ఇరుగు కర్ణాకర్, కోడి ఉదయ్, నారపాక శ్రీను, ఇరుగు మనోజ్, సారగుండ్ల ఉపేందర్, చైతన్య యువజన సంఘం సభ్యులు ఇరుగు మధు, మూరగుండ్ల మధు, ఒంటిపాక శివ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : స్వామి వివేకానంద యువతకు ఆదర్శమని బీజేపీ మండల నాయకుడు బొడ్డు వీరేందర్ యాదవ్ అన్నారు. బొల్లంపల్లి గ్రామంలో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదారి సాయి, అంకిరెడ్డి సందీప్, బి.సతీష్, బి.మణికుమార్, కిరణ్, ఎ.సంతోష్, జి. భరత్, జి.హేమంత్, కె.వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడి ఆశయ సాధనకు కృషి చేయాలి

నూతనకల్ : స్వామి వివేకానందుడి ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన వివేకానందుడి జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, బొల్క కొమరయ్య, మాదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కిరణ్, కొంపెల్లి గంగాధర్, రవి, పాల్గొన్నారు.



నూతనకల్‌లో..



అర్వపల్లి : బొల్లంపల్లిలో..

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో చదివిన 2003–04 సంవత్సరం పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం జిల్లా కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శివ, తిరుమలేష్, సతీష్, శ్రవణ్, సింధు, సాహితి, శరత్, ప్రణీత్, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005–06 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. అదేవిధంగా నెమ్మికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995–96 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనంలో ఉపాధ్యాయులు ఘనపరపు నారాయణ, బాలు నాయక్, తంగెళ్ల వీరారెడ్డి, కృపాకర్ రెడ్డి, పుల్లయ్య, యాదగిరిరావు, సుధాకర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు మేడి కృష్ణ, జంపాల రాంబాబు, రాజశేఖర్ రెడ్డి, నరేష్, వెంకన్న, అభిషేక్, శరత్ చంద్ర, మధు, నాగరాజు, హేమలత, వీణ, శోభ, గంగరబోయిన శ్రీనివాస్, హరి, చందు, కిరణ్, మధుసూదన్, కళావతి, కరుణ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్(ఎస్) : సమ్మేళనంలో పాల్గొన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

మద్దిరాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1991–1992 సంవత్సరం పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనంలో ఉపాధ్యాయులు కడప సోమయ్య, ఇంద్రసేనారెడ్డి, నర్సింహారావు, మల్సూర్‌అలీ, రత్నయ్య, నారాయణ, పూర్వ విద్యార్థులు ముత్తినేని రమేష్, సింహాద్రి, ఉపేందర్, జయప్రకాష్, కాటి వెంకన్న, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్(ఎస్) : నెమ్మికల్లు పాఠశాల పూర్వ విద్యార్థులు



సూర్యాపేటటౌన్ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



మద్దిరాల ప్రభుత్వ పాఠశాలలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి దుర్మరణం

చివ్వెంల : గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన చివ్వెంల మండలం అక్కలదేవిగూడెం గ్రామ శివారులో సూర్యాపేట–ఖమ్మం రహదారిపై ఆదివారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం పట్టణంలోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన ఉమ్మెంతల కిరణ్ పద్మాకర్ (29) హైదరాబాద్‌లో ఓ హోటల్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి హైదరాబాద్ నుంచి ఖమ్మంకు స్కూటీపై వెళ్తుండగా, మార్గమధ్యలో అక్కలదేవిగూడెం గ్రామశివారులో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట జనరల్ హాస్పిటల్‌కు తరలించారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

పెన్‌పహాడ్ : కుటుంబ కలహాలతో గడ్డి మందు తాగిన యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన కుంచం లింగయ్య, శైలజ దంపతులకు కుమారుడు నిరంజన్ అలియాస్ అంజి(21) ఉన్నాడు. శైలజ తన భర్త లింగయ్యతో గొడవపడి ఆరు నెలల క్రితం తన తల్లిగారి ఇంటికి వెళ్లింది. దీంతో అంజిని పట్టించుకునేవారు లేకపోవడంతో మనస్తాపానికి గురై గ్రామంలోని తన నాయనమ్మ ఇంట్లో ఈ నెల 10న గడ్డి మందు తాగాడు. అతడిని హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఎస్‌ఐ గోపికృష్ణను వివరణ కోరగా ఫిర్యాదు అందలేదని తెలిపారు.

యాదవులు అందరూ ఐకమత్యంగా ఉండాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చివ్వెంల : యాదవులు ఐకమత్యంగా ఉండాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్‌యాదవ్ అన్నారు. ఆదివారం చివ్వెంల మండలం దురాజ్‌పల్లి గ్రామ శివారులోని లింగమంతులస్వామి (పెద్దగట్టు) ఆలయ ప్రాంగణంలో ఆ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సూర్యాపేట లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సుంకరబోయిన రాజుయాదవ్, కంబాలపల్లి శ్రీనివాస్, భిక్షపతియాదవ్, భాస్కర్‌యాదవ్, మల్లేష్‌యాదవ్, యాదగిరియాదవ్, శ్రీశైలంయాదవ్, లింగమల్లు యాదవ్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో సంక్రాంతి క్రీడా పోటీలు ప్రారంభం

ఆత్మకూర్(ఎస్) : క్రీడలు గ్రామీణ ప్రజల మధ్య ఐకమత్యాన్ని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం గట్టిగల్లు, తుమ్మలపెన్‌పహాడ్ గ్రామల్లో యువజన సంఘాలు, జైభీమ్ సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుండు వెంకన్న, భూపతి రాములు, మద్ది మహేష్, మార్త వెంకటేష్, రాంబాబు, జై భీమ్ సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు గోనె మురళి, కోశాధికారి కుమ్మరి కరుణాకర్, జెన్కో ఏడీఈ చెవుల వీరభద్రయ్య, గోనె సాగర్, చెవుల ఎల్లయ్య, గోనె శ్రీకాంత్, బొందల విక్రమ్, చెవుల జానీ, బొందల అనిల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్ (ఎస్) : గట్టికల్లులో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్

క్రీడలతో మానసికోల్లాసం

చివ్వెంల : క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని లంబాడీ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు ధరావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మున్యానాయక్ తండాలో గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బానోతు సురేష్ నాయక్, భగవాన నాయక్, బానోతు లగుపతి నాయక్, వినోద్, కోట నాయక్, రాజా నాయక్, నాగు నాయక్, భిక్షం నాయక్, కమలాకర్, సాయి గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్ (ఎస్) : తుమ్మలపెన్‌పహాడ్‌లో జెండా ఊపి క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్ఐ



చివ్వెంల : మున్యానాయక్ తండాలో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న బాలు నాయక్

సూర్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయా సమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపించారు. అనంతరం యజ్ఞశాలలో మహాసౌరహోమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దన్‌స్వామి, గణపురం నరేష్, కర్నాటి నాగేశ్వర్‌రావు, ఇంద్రారెడ్డి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

మరమ్మతు చేయించాలి

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాలలో ఎస్సారెస్పీ రెండోదశ పరిధిలోని 10ఎల్ మైనర్ కాలువను వెంటనే మరమ్మతు చేయించాలని జాజిరెడ్డిగూడెం ఉమ్మడి మండల పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి కోరారు. ఆదివారం కాలువను గ్రామ రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ విషయాన్ని నాగారం డీఈఈకి తెలియజేయడానికి ప్రయత్నించగా అందుబాటులో ఉండటం లేదని అన్నారు. కాలువకు నీళ్లు వచ్చేలా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. లేనిచో సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే సామేల్‌ల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

బీజేపీ పెన్‌పహాడ్ మండల అధ్యక్షుడిగా తాళ్లపల్లి మధుగౌడ్



మధుగౌడ్

పెన్‌పహాడ్ : బీజేపీ పెన్‌పహాడ్ మండల అధ్యక్షుడిగా లింగాల గ్రామానికి చెందిన తాళ్లపల్లి మధుగౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తన ఎన్నికకు సహకరించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, బీజేపీ మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఆత్మకూరు మండల అధ్యక్షుడిగా సైదులు



సైదులు

ఆత్మకూర్(ఎస్) : బీజేపీ ఆత్మకూరు(ఎస్) మండల అధ్యక్షుడిగా గట్టికల్లు గ్రామానికి చెందిన సంద్యాల సైదులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడారు. తన ఎన్నికకు సహకరించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.